# ప్రజల కష్టాలకు కారణం కాంగ్రెస్సే



మంథని : బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో పత్రాలు ఇస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ

- 40 ఏళ్లు అధికారంలో ఉండి ఒక్క కుటుంబమే బాగుపడింది
- ప్రజల సమస్యలను విస్మరించిన ఎమ్మెల్యే
- మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ

మంథని, నవంబర్ 24: ప్రజల కష్టాలకు కారణం కాంగ్రెస్ పాలకులు చేసిన నిర్వాహకమేనని మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ అన్నారు. మంథని నియోజకవర్గం వెనుకబడి పోవడానికి కారణం ఏళ్లపాటు ఇక్కడ అధికారం చెలాయించిన కాంగ్రెస్ పాలకులదేనని విమర్శించారు. మంథని అసెంబ్లీ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు మద్దతుగా శుక్రవాం పట్టణంలోని 11వ వార్డులో పుట్ట శైలజ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చిరువ్యాపారులతో పాటు గడప గడపకూ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి పుట్ట మధూకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాని అభ్యర్థించారు. మజీద్‌వాడలో ముస్లింలతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మంథని నియోజకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒకే కుటుంబం అధికారాన్ని అనుభవించించే తప్ప చేసిన అభి వృద్ధి ఏమీలేదనారు. ఆ కుటుంబమే బాగుపడింది తప్ప మంథని నియోజకవర్గ ప్రజలకు చేకూరిన ప్రయోజనం ఏమీలేదన్నారు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ ఆ కుటుంబమే బాగుపడుతుంది తప్ప ఇక్కడి ప్రజలకు మేలు జరుగదన్నారు. 2014లో పుట్ట మధూకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మంథని నియోజకవర్గాన్నిఅన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. జడ్పీ చైర్మన్‌గా మంథని నియోజక వర్గాన్ని అన్ని విధాలా తీర్చిదిద్దుతున్నారని వివరించారు. పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వారా సేవలు అందిస్తున్నాని తెలిపారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. బీఆర్‌ఎస్ గెలిస్తేనే అందరి బతుకుల బాగుపడతాయని చెప్పారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ఆరెపల్లి కుమార్, వీకే.రవి, యాకుబ్, గొబ్బూరి వంశీ, ఎంఎస్.రెడ్డి, సామ్రాట్, సల్మాన్, బాబాలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**కార్మికుల సంక్షేమానికి బీఆర్‌ఎస్ పెద్దపీట**

రామగిరి, నవంబర్ 24 : తెలంగాణ సాధన ఉద్యమంలో సింగరేణి కార్మికులు కీలకపాత్ర పోషించారని, వారి స్ఫూర్తి మరువలేనిదని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ అన్నారు. పలువురు యువకులు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ గెలుపు కోసం సెంటనరీకాలనీలోని కోదండ రామాలయం నుంచి మంథనిలోని గౌతమేశ్వరస్వామి ఆలయం వరకు చేపట్టిన పాదయాత్రను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా పుట్ట శైలజ మాట్లాడారు. ఉద్యమానికి ఊపిరి పోసిన సింగరేణి కార్మికుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని తెలిపారు. కారుణ్య నియామకాలు పునరుద్ధరించారని గుర్తు చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి అండగా నిలిచి పుట్ట మధూకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకుని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలనే ఆలోచనతో యువకులు ముందుకు రావడం అభినందనీయమన్నారు.

**సేవ చేసేవారికి అవకాశం ఇవ్వండి..**

మంథని రూరల్, నవంబర్ 24: నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేసే వారికి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని బీఆర్‌ఎస్ మం డల అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్ కోరారు. మండలంలోని లక్ష్మీపూర్, గాజులపల్లి, ఆరెంద, మల్లారం, గోపాల్‌పూర్, ధర్మారం, మల్లెపల్లి, తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈనెల 30న కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలించాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఆర్‌బీఎస్ అధ్యక్షుడు ఆకుల కిరణ్, ఏఎంసీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్ యాదవ్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్,నాయకులు బర్ల సుధాకర్, వేల్పుల గట్టయ్య, రాజయ్య ఉన్నారు.

**పుట్ట మధుకర్ గెలుపే లక్ష్యం**

ముత్తారం, నవంబర్ 24: మంథని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ గెలుపే లక్ష్యంగా మండలంలో శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఓడేడ్‌లో పార్టీ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి, సీతంపేటలో ఎంపీపీ జక్కుల ముత్తయ్య, హరిపురంలో జడ్పీటీసీ చెల్కల స్వర్ణలత అశోక్, సర్వారంలో పీఏసీఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, లక్కారంలో ఆర్‌బీఎస్ మండల అధ్యక్షుడు అత్తే చంద్రమౌళి, ముత్తారంలో వైస్ ఎంపీపీ సుదాడి రవీందర్ రావు, కేశన్‌పల్లిలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, ఖమ్మంపల్లిలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు అల్లం తిరుపతి, పారుపల్లిలో ఏఎంసీ డైరెక్టర్,మాజీ సర్పంచ్ ఓడ్నాల రాజు ఇంటింటా తిరుగుతు ఎన్నికల ప్రచారం చేశారు. మంథనిలో బీఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఇక్కడ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప చంద్రమౌళి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చల్ల సమ్మయ్య, పీఏసీఎస్ డైరెక్టర్లు రాంపెల్లి గోపాల్ రావు, అల్గం నిర్మల పాపయ్య, గ్రామశాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్, నీరటి రవి, గాజుల శ్రీనివాస్, మాదాసు రమేశ్, అల్లం దినేశ్, నరెడ్ల రమేశ్, బీఆర్‌ఎస్ నాయకులు రాగుల రవి, మారం శ్రీనివాస్, అల్గం రాజేశం, తాత తిరుపతి, తూండ్ల చందు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**పుట్ట మధును గెలిపించండి**

కమాన్‌పూర్, నవంబర్ 24: కమాన్‌పూర్, గుండారం, పెంచికల్ పేట్, జూలపల్లి, నాగారం, పేరపల్లి, రొంపికుంట, సిద్దిపల్లె, గొల్లపల్లిలో బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేసి మంథని ఎమ్మెల్యేగా బీఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమం నాయకులు పాల్గొన్నారు.



రామగిరి : పాదయాత్రలో పాల్గొన్న పుట్ట శైలజ



మంథని రూరల్ : లక్ష్మీపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్.



ముత్తారం : పారుపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



కమాన్‌పూర్ : గుండారంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

# ప్రజా సేవకే నా జీవితం అంకితం

- అవకాశం ఇస్తే అండగా నిలుస్తా..
- బీఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధుకర్
- మండలంలో ఎన్నికల ప్రచారం

కాటారం, నవంబర్ 24 : 'మీలో ఒకడిగా పుట్టి కళ్లముందే పెరిగిన నా జీవితం ప్రజా సేవకే అంకితం.. ప్రజలు ఆదరించి అండగా నిలవాలి' అని బీఆర్‌ఎస్ మంథని అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. మండలంలోని గంగారం, విలాసాగర్, దామెరకుంట గ్రామాల్లో శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. పలువురు బీఆర్‌ఎస్‌లో చేరగా గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తాను ప్రజల ఆశీస్సులతో ఈ స్థాయికి ఎదిగి సేవ చేస్తుంటే అబద్ధాలు, అసత్య ప్రచారాలతో దూరం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే వందల కోట్ల నిధులను సీఎం కేసీఆర్ సహకారంతో తీసుకొచ్చి మంథని నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేశానన్నారు. కాంగ్రెస్ నాయకులు గత 15 ఏండ్లుగా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెసోళ్లు చేసిన ఒక్క ఆరోపణ కూడా నిరూపణ కాలేదన్నారు. ఎన్నికలు రాగానే ప్రజలు ఏం జరుగుతుందో ఆలోచన చేయకపోవడం మూలంగా పెద్ద ప్రమాదం పొంచి ఉందన్నారు. ఐదేండ్లు అవకాశం ఇస్తే కాంగ్రెస్ అభ్యర్థి ఏనాడైనా ఒక్క పేదవాడికి ఇంత గంజి పోసిన చరిత్ర ఉందా? అని ప్రశ్నించారు. తాను ఏనాడూ ఓట్లతో సంబంధం లేకుండా ప్రజా సేవ చేస్తున్నానని, గత ఎన్నికల్లో ఓడిపోయినా ప్రజలే కుటుంబ సభ్యులుగా భావించి తనవంతు సాయం చేశానన్నారు. ఎన్నికలు రాగానే కాంగ్రెస్ నేతలు పైసలు, గడియారాలు, చీరలు పంచి అధికారంలోకి రావచ్చనే తప్పుడు ఆలోచన చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రభుత్వ పథకాలతో పాటు తన తల్లి పేరిట ఉన్న పుట్ట లింగమ్మ ట్రస్ట్ సేవలు ముందుకు సాగాలంటే తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఇప్పటికే బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నదని, మళ్లీ అధికారంలోకి రాగానే వాటితో మ్యానిఫెస్టోలోని పథకాలు అమలవుతాయన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే పేదింటి ఆడబిడ్డల పెండ్లికి, హైదరాబాద్‌లో చదువుకునే విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించి రూపాయి ఖర్చు లేకుండా చదివిస్తానని, గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ రూ. 3 లక్షలతోపాటు తాను కొంత సాయం అందించి ఇల్లు నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత జక్కు రాకేశ్, పార్టీ మండలాధ్యక్షుడు తోట జనార్దన్, యూత్ అధ్యక్షుడు రామిల్ల కిరణ్, మహిళా అధ్యక్షురాలు రత్న సౌజన్యరెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షుడు కుడుదుల రాజబాబు, ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రామచంద్రం, యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, సర్పంచ్ జనగామ రమా వెంకటనర్సింగరావు, ఎంపీటీసీ బాసాని రవి, ఎస్సీ సెల్ సబ్ డివిజన్ అధ్యక్షుడు చిట్యాల సమ్మయ్య, ఎస్టీ సెల్ నియోజక అధ్యక్షుడు తైనేని సతీశ్, వినయ్ రావు, స్వామి, మందల లక్ష్మారెడ్డి, దుర్గం తిరుపతి, విఠల్, కుమ్మరి అశోక్, రాజేంద్ర చారి, రమేశ్‌బాబు, సంతోషం శ్రీనివాస్‌రెడ్డి, జక్కు శ్రావణ్, బొడ్డు రాజబాబు, నరివెద్ది శ్రీనివాస్, శంకరయ్య, దబ్బెట రాజేశ్, దుర్గారావు, శకుంతల, శ్రీలక్ష్మీచౌదరి, మమత తదితరులు పాల్గొన్నారు.



పుట్ట మధుకు స్వాగతం పలుకుతున్న మహిళలు